



# వార్త మిర్రర్

సోమవారం,
ఫిబ్రవరి 10, 2025

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా




కోళ్లకు అంతు చిక్కని వైరస్..

## రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్!



## ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ భేటీ



### ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని

# కష్టాల నుంచి బయటపడ్డారు

**ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు స్పందన**

**ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలు పట్టించుకోలేదని వెల్లడి**

**ఓటేసిన పాపానికి ప్రజలను కాటేశారని విమర్శలు**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. ఉండవల్లిలోని నివాసంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ రోజు ఢిల్లీలో బీజేపీ గెలుపు, కేవలం ఢిల్లీ ప్రజల గెలుపు కాదని... ఇది దేశ ప్రజల గెలుపు కూడా అని అభివర్ణించారు. పీపుల్స్ ఫస్ట్ అనే మోడల్ మాత్రమే పని చేస్తుందని ఈ ఎన్నిక మరోసారి నిరూపించిందని అన్నారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని, ఇది చారిత్రాత్మకం అని వివరించారు. కొందరు నేతలు సంక్షేమ కార్యక్రమాల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఇటువంటి కొందరు నేతల వల్ల రాజకీయ కాలుష్యం పెరుగుతోందని వ్యాఖ్యానించారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని అన్నారు. కొన్ని విధానాలవల్ల ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారిందని తెలిపారు. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రానికి

(మిగతా 2వ పేజీలో)

# దక్షిణాది రాష్ట్రాలు ఏకమై పోరాడాలి: సీఎం రేవంత్

**దక్షిణాది రాష్ట్రాలు ఏకమై పోరాడాలి: సీఎం రేవంత్**

**ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ**

**కేజ్రీవాల్ హరియాణాలో కాంగ్రెస్‌ను దెబ్బతీశారు.**

**ఇది ఆయనకు ఢిల్లీ ఎన్నికల్లో ప్రతికూలమైంది.**

**మాతృభూమి ఇంటర్నేషనల్**

**ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్: రాజ్యాంగం ప్రసాదించిన గ్యారంటీలు, హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ వివక్షాపూరిత వైఖరికి నిరసనగా దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడుకునేందుకు కలిసి పోరాడాలన్నారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం జరిగిన 'మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్'సదస్సులో 'తెలంగాణ రైజింగ్, దక్షిణాది రాష్ట్రాలెందుకు కలిసి పనిచేయాల'నే అంశాలపై ప్రసంగించారు. "ఉత్తురాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కారణంగా మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నందుకు కేంద్ర పెద్దలు దక్షిణాదిని శిక్షిస్తున్నారా? కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమాన తోడ్పాటు ఇవ్వడం లేదు. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలపై వివక్ష చూపుతోంది.."అని రేవంత్ ఆరోపించారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను జనాభా ప్రాతిపదికన చేపడితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని పేర్కొన్నారు.

తెలంగాణ రైజింగ్ అనేది నినాదం మాత్రమే కాదుని, అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని రేవంత్ చెప్పారు. తెలంగాణను దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. దాదాపు 200 బిలియన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ జీడీపీని 2035 సంవత్సరం నాటికి ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌ను న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, మూసీ పునరుజ్జీవం లాంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. దేశానికి డేటా సెంటర్, పంప్డ్ స్టోరేజీ హబ్‌గా తెలంగాణ నిలవబోతోందన్నారు. దేశంలోని నాలుగు దిక్కులకు అనుసంధానమై దక్షిణాది రాష్ట్రాలకు ముఖద్వారంగా ఉన్న తెలంగాణను దేశానికి లాజిస్టిక్ సెంటర్‌గా నిలపాలని ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. సదస్సులో భాగంగా మాతృభూమి ఎడిటర్ మనోజ్.కె.దాస్‌తో పాటు పలువురు సభికులు అడిగిన ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానాలు ఇచ్చారు. ఆయా అంశాలు ఆయన మాటల్లోనే..

"ఎన్నికల్లో జాతీయ నేతలను రంగంలోకి దింపితేనే పెద్ద మొత్తంలో ఓట్లు వస్తాయి. 'రేవంత్‌రెడ్డికి ఓట్లేయండి' అని అడిగితే.. ఆయన రెడ్డి, అగ్రకులం అంటారు. బీసీలు, ఎస్సీలంటూ రకరకాల

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు..

రేపు సుప్రీం కోర్టులో విచారణ



## ఎన్నిసార్లు చెప్పినా మారరా?..


# హైడ్రాను హెచ్చరించిన హైకోర్టు

హైదరాబాద్: 'ఎన్నిసార్లు చెప్పినా మీరు మారరా? అక్రమ నిర్మాణమని శుక్రవారం నోటీసులిచ్చి.. శనివారం హాజరుకు ఆదేశాలిచ్చి.. ఆదివాఋరం కూల్చివేస్తారా? అంత తొందరేముంది? కూల్చి వేతలు చేపట్టే ముందు సహేతుక సమయం ఇవ్వాలి కదా?' అని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అబ్దుల్లాపూర్‌మెుట్ మండలం కోహెడ గ్రామంలోని తన ఆస్తుల కూల్చివేతను సవాల్ చేస్తూ సామ్రెడ్డి బాల్‌రెడ్డి హైకోర్టులో ఆదివారం హౌజ్‌మోషన్ పిటిషన్ దాఖులు చేశారు. హైడ్రా నోటీసులు చట్టవిరుద్ధమని, వాటిని రద్దు చేస్తూ ఆదేశాలివ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్‌కు న్యాయమైన అవకాశం ఇవ్వకుండా తదుపరి చర్యలు తీసుకోవద్దని హైడ్రాను ఆదేశించారు. అవసరమైన పత్రాలు సమర్పించడానికి పిటిషనర్‌కు ఒక వారం సమయం ఇచ్చారు. ముఖ్యంగా సెలవు దినాల్లో కూల్చివేతలు చేపట్టవద్దని, కాదని చేపడితే కఠిన చర్యలు ఉంటాయని హైడ్రాను హెచ్చరించారు. ఒక్కరోజులో పత్రాలు సమర్పించటం ఎలా సాధ్యం?..: తన ఆస్తులకు సంబంధించిన పత్రాలు సమర్పించేందుకు హైడ్రా ఒక్క రోజే సమయం ఇచ్చిందని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. 'అక్రమ నిర్మాణమని శుక్రవారం అధికారులు నోటీసులు

(మిగతా 2వ పేజీలో)

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

## 31మంది మావోయిస్టుల మృతి



ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ నేషనల్ పార్క్ అడవుల్లో భద్రతా దళాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు, ఇద్దరు జవాన్లు మృతి చెందారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. గాయపడిన జవాన్లను హెలికాప్టర్‌లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. మావోయిస్టులు, జవాన్లకు మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజాపూర్ జిల్లా కేంద్రంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. కాగా, మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. నెలరోజుల్లో 100 మందికిపైగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. మావోయిస్టుల ఏరివేత ప్రక్రియను భద్రతా బలగాలు ముమ్మరం చేశాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, నారాయణ్‌పూర్, బస్తర్ సహా పలు మావోయిస్టులు హవా ఉన్న జిల్లాల్లో

(మిగతా 2వ పేజీలో)



## 60 లక్షల మందిని కాంగ్రెస్ ఏం చేసింది: బండి సంజయ్

# తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల కేసు.. రేపు సుప్రీం కోర్టులో విచారణ

ఢిల్లీ: పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ సోమవారం సుప్రీం కోర్టులో విచారణకు రానుంది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. ఇంతకు ముందు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.



**కేటీఆర్ రిట్ దాఖలు**

ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కాలయాపన చేస్తున్నారంటూ కేటీఆర్ సుప్రీంకోర్టులో జనవరి 29వ తేదీన రిట్ దాఖలు చేశారు. స్పీకర్ వెంటనే అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోర్టును కోరారు. అయితే ఫిరాయింపులపై బీఆర్ఎ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ విచారణ నడుస్తోంది. ఈ క్రమంలో.. ఈ రెండు పిటిషన్లను కలిపి 10వ తేదీన విచారణ చేస్తామని ద్విసభ్య ధర్మాసనం తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ మీద గెలిచిన ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్,అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్ రెడ్డి , సంజయ్ కుమార్‌లు కాంగ్రెస్‌లోకి పార్టీ ఫిరాయించిన సంగతి తెలిసిందే. వీళ్లపై అనర్హత వేటు వేయాలని కేటీఆర్ డిమాండ్ చేస్తున్నారు.

**మరో పిటిషన్‌లో..**

ఫిరాయింపులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సహా పలువురు స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. జస్టిస్ గవాయ్, అగస్టిన్ జార్జ్ మసీహ్లాతో కూడిన ధర్మాసనం ఆ పిటిషన్‌ను శుక్రవారం(జనవరి 31న) విచారణ జరిపింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లోగా చర్యలు తీసుకోవాలని కిందటి ఏడాది మార్చి తెలంగాణ హైకోర్టు ఆదేశించిందని, అయితే కోర్టు ఆదేశాలను తెలంగాణ స్పీకర్ ధిక్కరించారని, కనీసం నోటీసులు కూడా జారీ చేయలేదని పాడి కౌశిక్‌రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే.. సంబంధిత ఎమ్మెల్యేలకు ఇప్పటికే స్పీకర్ నోటీసులు జారీ చేశారని అసెంబ్లీ సెక్రటరీ, తెలంగాణ స్పీకర్ తరఫున సీనియర్ లాయర్ ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ఫిరాయింపుల వ్యవహారాల్లో స్పీకర్ తొందరపాటు నిర్ణయాలు సరికాదని గతంలో సుప్రీం కోర్టు చెప్పడాన్ని ఆయన బెంచ్ ముందు ప్రస్తావించారు. కాబట్టి, స్పీకర్ నిర్ణయానికి తగు సమయం కావాలని ఆయన కోరారు. అయితే.. ఇంకెంత కాలం ఎదురుచూస్తారని, మహారాష్ట్రలో లాగా ఎమ్మెల్యేల పదవికాలం అయ్యేదాకా ఎదురు చూస్తారా? అని సుప్రీం కోర్టు తెలంగాణ స్పీకర్‌పై అసహనం వ్యక్తం చేసింది. దీంతో స్పీకర్ అడిగి చెప్తానని లాయర్ రోహత్గి చెప్పడంతో విచారణను సుప్రీం కోర్టు వాయిదా వేసింది. రేపు (ఫిబ్రవరి 10న) కౌశిక్ రెడ్డి ఎస్ఎల్‌పీ, కేటీఆర్ రిట్ పిటిషన్‌లను కలిపి సుప్రీం కోర్టు విచారణ జరపనుంది.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకమై పోరాడాలి: సీఎం రేవంత్

విభేదాలు సృష్టిస్తారు. జాతీయ నాయకత్వం పేరు చెప్పి ఓట్లు అడిగితే ఈ భావనలు రావు. అందుకే సర్పంచ్ ఎన్నికల్లో అయినా బీజేపీ నరేంద్ర మోదీని చూపించే ఓట్లు అడుగుతుంది. గ్రామ సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు, మోదీకి ఏం సంబంధం? కాంగ్రెస్ ఆ లింకు మిస్సవుతోందనేది నా పరిశీలన. పార్టీ కూడా ఆ దిశగా ఆలోచించాలి. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతోపాటు పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలి. దక్షిణాది ప్రజలు ఏవిధంగానైనా పోరాడేందుకు ఏకం కావాలి. తప్పనిసరైతే ఈ విషయంలో నేను చొరవ తీసుకుంటా. కేజ్రీవాల్ హరియాణాలో కాంగ్రెస్‌ను దెబ్బతీశారు. ఇది ఆయనకు ఢిల్లీ ఎన్నికల్లో ప్రతికూలమైంది. అంతిమంగా బీజేపీ లాభపడింది. ఈ విషయంలో ఇండియా కూటమి ఆలోచించాలి. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపడితే బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో గెలిచే సీట్లతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు. అప్పుడు దక్షిణాది రాష్ట్రాల అవసరమే ఉండదు. ఇది ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది. నియోజకవర్గాలను పెంచాల్సి వస్తే ప్రస్తుతమున్న సీట్ల ప్రకారమే.. ప్రతి రాష్ట్రంలోనూ 50శాతం సీట్లు పెంచాలని ప్రధాని మోదీని కోరాను. ఒక దేశం%-%ఒక ఎన్నికను మేం అంగీకరించబోం. జాతీయ స్థాయి ఎన్నికలు వేరు, రాష్ట్రాల ఎన్నికలు వేరు. రాష్ట్రాల ప్రాథమిక హక్కులను హరించలేరు. రాష్ట్రాలన్నింటినీ మోదీ తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని అనుకుంటున్నారు. రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చాలనుకుంటున్నారు. కేంద్ర జాబితా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితా అని రాజ్యాంగం నిర్ణయించింది. కానీ మోదీ మాత్రం అంతా కేంద్రం చేతుల్లోనే ఉండాలంటున్నారు. ప్రజలు, రాజకీయ పార్టీలు దీన్ని పూర్తిగా పసిగట్టడం లేదు. మేధావులు దీనిపై ఆలోచన చేయాలి. ఒక దేశం ఒక ఎన్నిక వంటి అంశాల్లో ప్రజా ఉద్యమం అవసరం. కేరళ ప్రభుత్వం కేవలం సంక్షేమంపై పనిచేస్తోందే తప్ప అభివృద్ధి, పెట్టుబడులపై దృష్టి సారించడం లేదు. కేరళకు అనేక అవకాశాలున్నాయి. పర్యాటకం, ఎనర్జీ, పెట్టుబడులపై పాలసీలు రూపొందించుకోవాలి. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ సరైన గౌరవం ఇవ్వలేదనేది బీజేపీ, నరేంద్ర మోదీ వాట్సాప్ యూనివర్సిటీ సృష్టించిన భావన మాత్రమే. ఆ వర్సిటీ అనేక అపోహలను సృష్టిస్తోంది. ఆ మాయాజాలంలో పడొద్దు.”

## ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు

అన్ని రంగాల్లో మంచి పేరుండేదని, ఇవాళ పంజాబ్ అంటే డ్రగ్స్ గుర్తుకువస్తున్నాయని చంద్రబాబు విమర్శించారు. ఇటు, ఏపీలో వైసీపీ పాలనలో మద్యం మాఫియా తయారైందని ఆరోపించారు. ఏపీలో, ఢిల్లీలో అమలు చేసిన పాలసీలకు విజయం దక్కలేదని స్పష్టం చేశారు. ఏపీలోనూ, ఢిల్లీలోనూ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్తును కాటేశారని, ప్రజల అవకాశాలను పూర్తిగా నాశనం చేశారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల జీవన ప్రమాణాలు, తలసరి ఆదాయం పెరుగుతూ ఉండాలని... కానీ ఏపీ, ఢిల్లీలో ఈ అంశాలు తిరోమగనం చెందాయని అన్నారు. అయితే... ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు వెల్లడించారు. గుజరాత్ లో సుస్థిర పాలన కారణంగా వృద్ధి రేటు బాగా పెరిగిందని తెలిపారు. చాలా రాష్ట్రాలను దాటుకుని గుజరాత్ లో తలసరి ఆదాయం పెరిగిందని అన్నారు. మోదీ విధానాలు సరైనవని ప్రజలు నమ్ముతున్నారని, గుజరాత్ లో మోదీ తెచ్చిన విధానాలు అత్యుత్తమ ఫలితాలు ఇచ్చాయని తెలిపారు.

# 60 లక్షల మందిని కాంగ్రెస్ ఏం చేసింది: బండి సంజయ్

నల్గొండజిల్లా:తెలంగాణలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పారు. ఆదివారం(ఫిబ్రవరి9) నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలకు ఎమ్మెల్సీ అభ్యర్థులే కరువయ్యారని ఎద్దేవా చేశారు. ‘దేశంలో అధికార పార్టీకి అభ్యర్థులే కరువైంది తెలంగాణలో మాత్రమే. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే. రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరింది. కాళేశ్వరం కేసులో కేసీఆర్, హరీష్ రావు జైలుకి పోతారని అన్నారు ఏమైంది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు,ఫాంహౌస్ కేసులో జైలు అన్నారు ఏమైంది. ఈ ఫార్ములా కేసులో సుప్రీం కోర్టు చెప్పినా ఎందుకు విచారణ ఆగింది. నిరుద్యోగ భృతి నాలుగువేలు ఏమైంది. ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం 56 వేల అప్పు ఉంది. ఏడాదిలోపు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు ఏమైంది. తెలంగాణలో విద్యాశాఖ మంత్రే లేదు. స్కూళ్లలో చాక్‌పీసులు కొనుగోలుకు నిధులు లేవు. విద్యా వ్యవస్థ అంతా అర్బన్ నక్సల్స్ చేతిలోకి వెళ్లింది. మోదీ ప్రభుత్వం అంబేద్కర్,భగత్ సింగ్,ఆజాద్ వీర్ సావర్కార్‌ను తయారు చేయాలని అనుకుంటోంది. రేవంత్ సర్కార్ చంద్ర పుల్లారెడ్డి లాంటి నక్సలైట్లను తయారు చేయాలనుకుంటోంది. 317 జీవోపై కొట్లాడి జైలుకు పోయింది మేమే. కులగణన పేరుతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం కాంగ్రెస్ చేసింది. కేసీఆర్ సకల జనులసర్వే చేయించి రిపోర్ట్‌ను సంకలో పెట్టుకున్నాడు.కేసీఆర్ సర్వేలో బీసీల శాతం 51 ఉంటే రేవంత్ సర్వేలో 46 శాతం వచ్చింది. కుల గణనే ఒక బోగస్.తెలంగాణలో ఓటర్లు 3.34 కోట్లు ఉంటే జనాభా 3.7 కోట్లు ఉండటం ఏంటి. తెలంగాణలో 4.3 కోట్లు జనాభా ఉండాల్సి ఉంది.మిగతా 60 లక్షల మందిని కాంగ్రెస్ హత్య చేసిందా? ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారు. జీహెచ్ఎంసీ ఎన్నికలలో ముప్పై మంది బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారు.బీసీ సంఘాలు ఎటుపోయాయి. తెలంగాణలో హిందువులు అడుక్కోవాలా. రేవంత్ రెడ్డి గ్యాంగ్,ఓవైసీ కుటుంబం హిందువులను రాచిరంపాన పెడుతున్నారు’ అని బండి సంజయ్ ఫైరయ్యారు.

# ఎన్నిసార్లు చెప్పినా మారరా?.. హైడ్రాను హెచ్చరించిన హైకోర్టు

జారీ చేశారు. వ్యక్తిగతంగా హాజరుకావాలని శనివారం సమయం ఇచ్చారు. ఆ వెంటనే ఆదివారం కూల్చివేత ప్రక్రియ చేపట్టారు. టైటిల్ లింక్ పత్రాలు, పట్టాదార్ పాస్‌బుక్, ఇతర అన్ని డాక్యుమెంట్లతో రావాలని ఆదేశించిన అధికారులు.. ఒక్క రోజే సమయం ఇచ్చారు. అధికారుల తీరు చట్టవిరుద్ధం. నోటీసులను నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇవ్వండి’ అని కోరారు. దీంతో హైడ్రా తీరుపై అసహనం వ్యక్తంచేసిన ధర్మాసనం.. వారంలోగా అధికారులకు డాక్యుమెంట్లు అందజేయాలని ఆదేశించింది. వాటిని పరిశీలించి చట్టప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలిస్తూ విచారణను వాయిదా వేసింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 31మంది మావోయిస్టుల మృతి

భద్రతా బలగాలు, పోలీసుల ఆపరేషన్లు వేగవంతం చేశాయి. భద్రతా బలగాలు.. నక్సల్స్ ఎదురుపడగానే కాల్పులు జరుపుతున్నాయి. వారి నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లలో భారీగా నక్సల్స్ మృతి చెందుతున్నారు. గత కొన్ని నెలలుగా పదుల సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కాగా, ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులోని గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతా బలగాలు, నక్సల్స్‌కు జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మందికిపైగా మావోయిస్టులు మరణించారు. ఈ ఘటనలో మరో మావోయిస్టు అగ్రనేత కూడా చనిపోయిన సంగతి తెలిసిందే.

# బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ‘చలో కామారెడ్డి’: కేటీఆర్

## కాంగ్రెస్ ‘కామారెడ్డి డిక్లరేషన్’ను గుర్తుచేసేందుకు సభ

## నేటి నుంచి క్షేత్రస్థాయిలో బీసీ చైతన్య సభలు



హైదరాబాద్: కులగణన పేరుతో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బీఆర్ఎస్ ఆరోపించింది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ‘కామారెడ్డి డిక్లరేషన్’లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ అక్కడే ‘చలో కామారెడ్డి’ పేరిట భారీ సభ నిర్వహించాలని నిర్ణయించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు అధ్యక్షతన ఆదివారం తెలంగాణ భవన్‌లో పార్టీ బీసీ నేతల సమావేశం జరిగింది. సుమారు 500 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని ప్రభుత్వం నెరవేర్చేలా ఒత్తిడి తెచ్చేందుకు త్వరలో చలో కామారెడ్డి సభను నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయించారు. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు వారం రోజులపాటు మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో సమావేశాలు, ప్రెస్‌మీట్లు నిర్వహించాలని తీర్మానించారు. ఈ నెలాఖరులో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ ఇటీవల ప్రకటించారు. ఆ సభకు అంతరాయం కలగకుండా చలో కామారెడ్డి సభ నిర్వహించాలని నిర్ణయించారు. కాగా, కేటీఆర్ సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని కోస్గిలో రైతుల సభలో పాల్గొననున్నారు.

**కులగణన నివేదిక ఒక చిత్తు కాగితం**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన తప్పుల తడక అని కేటీఆర్ విమర్శించారు. పార్టీ బీసీ నేతల సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రీసర్వే చేసి కులాలవారీగా కచ్చితమైన లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీల జనాభాను 5.5 శాతం తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేసిందని విమర్శించారు. కులగణన నివేదిక చిత్తుకాగితంతో సమానమని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఇండ్ల కేటాయింపులు, ఆరు గ్యారంటీల్లో తమ వాటా తగ్గుతుందేమోనని ఎంబీసీలు, బీసీలు భయపడుతున్నారని కేటీఆర్ అన్నారు. ‘కాంగ్రెస్ ఎమ్మెల్సీయే కులగణన సర్వేను చిత్తు కాగితంతో సమానమని తగులబెట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తారని భావించాం. బిల్లు తేలేదు కానీ.. సొల్లు మాత్రం చెప్పారు’ అని కేటీఆర్ మండిపడ్డారు.

**బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ మాత్రమే**

రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది బీఆర్ఎస్ మాత్రమేనని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీసీలకు 50 శాతానికి పైగా టికెట్లు ఇచ్చామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, 19 సీట్లు మాత్రమే ఇచ్చిందని తెలిపారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై సోమవారం నుంచి నియోజకవర్గాలు, మండలాలు, జిల్లా కేంద్రాల వారీగా ప్రజలను చైతన్యం చేస్తామని ప్రకటించారు. బీసీలకు న్యాయం చేయడానికి రాజ్యాంగ సవరణ ఎందుకు చేయటం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ డిమాండ్ చేశారు.



# మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ రాజీనామా

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రాల్లో రత్నాల భూమిగా, సిట్జర్లాండ్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన మణిపూర్? రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మణిపూర్ సీఎం ఎన్ బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు బీరెన్ సింగ్ సమర్పించారు. మణిపూర్ అల్లల్లు. రెండు జాతుల మధ్య రేగిన వైరం. ఎంతటి హింసకు దారి తీసిందో అంతా చూశాం. ఇప్పటికీ ఇదే విషయంలో మణిపూర్ రగులుతూనే ఉంది. ఈ హింసకు మూల కారణమైన కుకీ, మైతేయ్ తెగల మధ్య వైరం ఇప్పుడు యావత్ ప్రపంచం దృష్టి నిలిపేలా చేసింది. అయితే, ఈ అల్లర్ల వెనుక సీఎం బీరేన్ సింగ్ ఉన్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఈ తరుణంలో ఇటీవల బీరేన్ సింగ్.. హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. భేటీ అనంతరం, కొద్ది సేపటి క్రితం బీరేన్ సింగ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనా చేశారు.

# కోళ్లకు అంతు చిక్కని వైరస్.. రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్!



హైదరాబాద్ : ముక్క ముట్టందే ముద్ద దిగడం లేదా? అయితే తస్మాత్ జాగ్రత్త. అంతుచిక్కని వైరస్‌తో కోళ్లు గుడ్లు తేలేస్తున్నాయి. ఇటీవల మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో కోళ్లకు అంతు చిక్కని వైరస్ ప్రభలింది. ఫలితంగా వేలాది కోళ్లు మృత్యువాత పడ్డాయి. ఈ తరుణంలో కేంద్రం అప్రమత్తమైంది. కోళ్లకు సోకుతున్న అంతుచిక్కిన వైరస్ పట్ల అప్రత్తంగా ఉండాలని రాష్ట్రాల్ని అలెర్ట్ చేసింది. ఈ తరుణంలో కేంద్రం ఆదేశాలతో తెలంగాణ పశు సంవర్ధక శాఖ అప్రమత్తమైంది. పశు సంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్ జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. పౌల్ట్రీ రైతులు బయో సెక్యూరిటీ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. అనారోగ్యంతో వైరస్ సోకిన కోళ్ళను దూరంగా పూడ్చిపెట్టలని సూచించింది. వైరస్ సోకిన కోళ్ళ తరలింపులో కనీస జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించింది. మరోవైపు, కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని బోర్లం క్యాంప్ గ్రామంలో ఆదివారం అంతుచిక్కని వ్యాధితో వేలాది కోళ్లు మృతి చెందాయి. ఇప్పటికే తిర్మలాపూర్, బీర్కూర్ మండలంలోని చించోలి, కిస్టాపూర్ ఫారాల్లో 6వేలకు పైగా బాయిలర్ కోళ్లు మృతి చెందడంపై నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ భేటీ

డిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ సమావేశమయ్యారు. దీనికి ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిషి సహా గెలిచిన ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆప్ ఓటమికి సంబంధించిన కారణాలపై సుదీర్ఘంగా విశ్లేషించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కూడా పార్టీ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ చర్చించారు. అయితే ప్రతిపక్ష నేతగా ఎవరు అనే అంశంపై ఎటువంటి చర్చ జరగలేదని భేటీ తర్వాత మీడియాకు స్పష్టం చేశారు అతిషి. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరగలేదని అతిషి విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎక్కడ చూసినా అవినీతే కనిపించిందని ఆమె మండిపడ్డారు. బహిరంగంగా ఓటర్లకు డబ్బులు పంచడమే కాకుండా , మద్యాన్ని కూడా ఏరులై పారించారన్నారు. దీనికి ఢిల్లీ పోలీసులే సాక్ష్యమన్నారు అతిషి. పోలీసుల సాక్షిగానే బీజేపీ అక్రమాలకు పాల్పడిందన్నారు. ఇందులో పోలీసులదే ప్రధాన పాత్ర అయితే ఇంకెవరికి చెప్పుకుంటామని మీడియా అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తప్పు చేసిన వాళ్లు పోలీసులే అయితే ఇక జైల్లో ఎవరిని పెడతారన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారని ఆమె దుయ్యబట్టారు. కాగా, నిన్న(శనివారం) వెలువరించిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ 48 సీట్లతో అధికారాన్ని కైవసం చేసుకుంటే, ఆప్ 22 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. రెండు పర్యాయాలుగా ఢిల్లీ పీఠాన్ని సాధిస్తూ వస్తున్న ఆప్.. ఈసారి ఎన్నికల్లో ఘోర పరా భవం ఎదురైంది.ఆప్ నుంచి పోటీ చేసిన కీలక నేతల్లో అతిషి మినహా మిగతా వారు ఓటమి చెందారు. కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలు సైతం ఈ ఎన్నికల్లో ఓటమి చెందడం ఆ పార్టీకి గట్టి ఎదురుబెబ్బ తగిలినట్లయ్యింది.

# గడపగడపకు కాంగ్రెస్ పథకాలను తీసుకువెళ్లాలి: బత్తుల విప్లవ్ కుమార్‌గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 09 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలను అన్ని గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తీసుకువెళ్లాలని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మండల ఎనగంటి తండా గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎనగంటి తండా లో స్థానిక ఎన్నికల ఇన్చార్జీలు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి సంబంధించిన వివిధ అంశాల పై పార్టీ నాయకులతో చర్చించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. త్వరలో స్థానిక ఎన్నికలు రాబోతున్నందువల్ల కార్యకర్తలు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పలు సూచనలను, మార్గదర్శకాలను తెలిపారు.జడ్పిటిసి, ఎంపిటిసి,సర్పంచి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.కరెంటోతు రాజు నాయక్, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇప్ప వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ లచ్చు నాయక్, శంకర్ నాయక్, నీలు నాయక్, హాము నాయక్ నాను నాయక్ రఘు నాయక్ గుణామ సక్కు నాయక్, రాము నాయక్,గ్రామ ముఖ్య నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుకుంది

## రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 09 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని చౌటుప్పల్ మండలం చింతలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిలు రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం రోజున చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రావుల స్వామి, గుండెబోయిన ఐలయ్య యాదవ్, పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం చింతలగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేసి, రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపీటీసీ, సర్పంచ్, జడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జువ్వి రఘుపతి, మాజీ సర్పంచ్ ఆవుల రేణుక గణేష్, వార్డు సభ్యులు బొమ్మ కంటి దీపికా కిషోర్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎర్రం శ్రీనివాస్, నాయకులు జువ్వి నిర్మల, బొమ్మ కంటి జానయ్య, కిరణ్ కుమార్, చిరగొని జంగయ్య, ధనరాజ్ శంకర్, జువ్వి యాదయ్య కరుణాకర్ అశోక్, సుర్కంటి బక్కయ్య,బొమ్మ కంటి సుందరయ్య ఎర్నా%శీ% వెంకటేష్, జువ్వి దేవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చిరుగోని శంకర్ యాదవ్, బొమ్మ కంటి నరేష్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి రావుల స్వామి ఆహ్వానించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 09 : ఖైతపురం గ్రామంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపీటీసీ, ఎన్నికల సన్నాహక సమావేశం లో ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం చింటు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండలం కాంగ్రెస్ పార్టీ నుండి ఇంచార్జిగా చింతల సాయిలు మాజీ ఎంపీటీసీ గోపి సుధాకర్,మాజీ సర్పంచ్ గుడ్డేటి యాదయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి ప్రజా సంక్షేమ పథకాలు వివరించారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ పథకం,గృహానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డ్ లు,త్వరలో రాబోయే వృద్ధాప్య వికలాంగుల పెన్షన్స్ ఇంకా అనేక పథకాలు గురించి ప్రతి ఓటర్ కు వివరంగా చెప్పి ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వేపించ్చే విధంగా ప్రయత్నం చేయాలి కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థిని ఎన్నికలలో నిలబెట్టిన ఆ అభ్యర్థిని మనం గెలిపించుకుందాం అని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు కాండగట్ల వెంకటరెడ్డి,తగరం నాగరాజు,గోపి మహేష్,ముద్ధం పర్వతాలు,పక్కిర్ రాంరెడ్డి,కందగట్ల నర్సిరెడ్డి,వెల్మ మధుసూదన్ రెడ్డి,గోపి మురళీ, గోపన బోయిన రాములు, తగరం నరహరి,గోపి, శ్రీశైలం,పక్కీర్ అంజిరెడ్డి, ముద్దాం మల్లేష్,తగరం వెంకటేశ్,గుడ్డెటి యాదగిరి, కొల్ములపల్లి ప్రవీణ్, కొమ్ము నరేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు







# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు ఘనస్వాగతం పలికిన భారతీయ జనతా పార్టీ శ్రేణులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 09 : భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ మండల శాఖ ఆధ్వర్యంలో వరంగల్, ఖమ్మం,నల్గొండ,ఉపాధ్యాయ-అ ధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోతం రెడ్డి నామినేషన్ సందర్భంగా నల్లగొండకు వెళ్ళుచున్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డికి చౌటుప్పల్ మున్సిపాలిటీ లో స్వాగతం పలకడం జరిగింది.అదేవిధంగా పార్టీకి ఆకర్షితులై అంకిరెడ్డి గూడెంకు చెందిన పర్ని సంతోష్ రెడ్డి,బిఆర్ఎస్ కాంగ్రెస్ కార్యకర్తలు బండి సంజయ్ కుమార్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన,ఐలయ్య యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్ నేత, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ పోలోజు శ్రీధర్ బాబు,ఆలే నాగరాజు,ఆలె చిరంజీవి, గుజ్జుల సురేందర్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్, ముత్యాల భూపాల్ రెడ్డి,కడారి ఐలయ్య యాదవ్,చినుకుని మల్లేష్ యాదవ్,రాధారపు సత్తయ్య,దిండు భాస్కర్,పప్పు వంశీ,రంగయ్య, దామోదర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఎమ్మెల్సీగా గెలిపించాలని

# పెద్దపల్లి సత్యనారాయణ ప్రచారం

మందమర్రి ఫిబ్రవరి 9, వార్త మిర్రర్ ప్రతినిధి కరీంనగర్ మెదక్ నిజమా బాద్ అదిలాబాద్ పట్టబద్రుల నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన తనను గెలిపించాలని కోరుతూ పెద్దపల్లి సత్యనారాయణ పట్టణంలో ముమ్మరంగా ప్రచారం చేపట్టారు.ఆదివారం పట్టణంలోని మార్కెట్ ఏరియాలో పలువురు పట్టభద్రులని కలిసి మన ప్రాంతం నుండి ఎమ్మెల్సీగా పోటీలో ఉన్నానని తనని ఆదరించి గెలిపించాలని కోరారు. ఉన్నత విద్యావంతు లు, అనేక సామాజిక ఉద్యమాలు చేపట్టడంతో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమానికి, వికలాంగుల సమస్యల పరిష్కారానికి,వారి హక్కుల పరిరక్షణ కోసం పాటుపడు తున్న తనను ఆదరించి ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా పట్టభద్రులను కోరారు.ఆయన వెంట ప్రజాసంఘాల నాయకులు ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్, బావండ్ల వీరస్వామి, వాసాల సంపత్ లు పాల్గొన్నారు.



## గుర్రపు డెక్కను తొలగించాలని కార్పొరేటర్ కు స్థానికుల వినతి

నాచారం, ఫిబ్రవరి 9, వార్తా మిర్రర్ : నాచారం పటేల్ కుంట చెరువు లోపల విపరీతంగా గుర్రపు డెక్క పెరిగి దోమలు విపరీతంగా పెరిగాయని ఇదివరకు చెరువులో నుండి తొలగించిన గుర్రపు డెక్కను చెరువు కట్టపై వేసి వదిలేయడంతో పక్కనే ఆనుకొని ఉన్న ఎరుకల బస్తీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టాలని స్థానిక బస్తీ వాసులు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తొందరలోనే గుర్రపు డెక్కను తొలగించి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవన్ కుమార్, అనంతచారి, సయ్యద్ ఇబ్రహీం, సత్తార్, సలీం, రబ్బాని, రమేష్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుదాం.!

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లాలో బిఆర్ఎస్ సత్తా చాటుదామన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 15 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని అన్నారు, కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు అందాలంటే, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు డా. ర్యాకల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేకతను ఆయుధంగా మలుచుకొని రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ నుంచి జెడ్పిటిసి వరకు అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలని తెలిపారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్





## శివ దీక్ష ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 09 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్లో నూతన శివాలయం లో శివ దీక్ష ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ మహాశివ లింగానికి అభిషేకం చేసి మహా పడిపూజ జ్యోతిని వారి చేతుల మీద వెలిగిం చారు. ఎంతో అంగరంగ వైభవంగా కన్నుల పండగ చూడముచ్చటగా నిర్వహించారు. అనం తరం బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ కి శాలువా తో శివ స్వాములు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో శివ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.,



## శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయ కడపత్రాలు ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 9 :( వార్త మిర్రర్) నారాయణపురం కుమ్మరి వీధి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద బ్రహ్మోత్సవాలకు సంబంధించి కడ పత్రాలు ఆవిష్కరించబడింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 24-02-2025 సోమవారం నుండి 27-02-2025 గురువారం వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామలింగేశ్వర స్వామి దేవాలయం అధ్యక్షులు చిలువేరు జంగయ్య, ప్రధాన కార్యదర్శి చిలువేరు సాయిబాబా, చిలువేరు వెంకులు,చిలువేరు భిక్షం, చిలువేరు ముత్యాలు, తెలంగాణబిక్షం, చిలువేరు యాదయ్య, బొడ్డుపల్లి గాలయ్య, బొడ్డుపల్లి బిక్షం, చిలువేరు శంకర్, చిలువేరు గాలయ్యతదితరులు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక శాఖ 2025 డైరీ , క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా అధికారి

## జాతీయ పశుగణన ఈ నెలాఖరులుగా పూర్తి చేయాలి



మిర్యాలగూడ ఫిబ్రవరి 9:- (వార్తమిర్రర్) : ఈ నెల ఆఖరులోగా 21 జాతీయ పశుగణన పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా పశు వైద్య, పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ ఎస్ఎంఎ ఖాద్రీ కోరారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటరినేరియన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా 2025 దైనందిన డైరీ, క్యాలెండర్ జిల్లా అధ్యక్షులు ఎండి. అజీముద్దీన్, కార్యదర్శి ఎం.ఎ.జానీ పాష ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ఎంఎ .ఖాద్రి, సహాయ సంచాలకులు డాక్టర్. విశ్వేశ్వర్ రావ్, జిల్లా టీఎన్జీఓ కార్యదర్శి జె.శేఖర్రెడ్డి ఆవిష్కరించారు. డివిఎహెచ్ఓ మాట్లాడుతూ 21వ పశు గణను ఈ నెల 28 వరకు పూర్తి చేయాలని ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. టీఎన్జీఓస్ కార్యదర్శి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మూగజీవాలకు సేవ చేసే పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ శాఖకు గుర్తింపును తీసుకుని వస్తున్నారని కొనియాడారు.పి అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యోగుల ఆశయాలకు ఆకాంక్షలకు అనుగుణంగా టీఎన్జీవోస్ జిల్లా సంఘం అధ్యక్షులు ఎన్ మురళి సారధ్యంలో పనిచేస్తుందని వివరించారు. ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు అజీముద్దీన్, జానీపాష మాట్లాడుతూ జిల్లా టీఎన్జీవోస్ సారధ్యంలో అన్ని శాఖల ఫోరమ్స్, యూనిట్స్ క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని , అనునిత్యం ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ, ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం శ్రమించే సంఘం టీఎన్జీవోస్ సంఘమని వివరించారు. కార్యక్రమంలో వెటర్నరీ ఫోరం సహాధ్యక్షులు డి.సుజాత, కోశాధికారి డి. నాగరాజు యాదవ్ ఉపాధ్యక్షులు డి.జీవన్ ప్రకాష్, జనార్దన్, స్వాతి జ్యోతిలత, లక్ష్మణరావు, సంయుక్త కార్యదర్శులు : నిర్మల, సమీన, అరుణ, కార్యవర్గ సభ్యులు అనిత, హుస్సేన్, భానుశ్రీ,, రాజశేఖర్, జిల్లా పారావెట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# అకట్టుకున్న శిశు మందిర్ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు

## ఘనంగా 1999- 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం




మందమర్రి ఫిబ్రవరి 9 వార్త మిర్రర్ ప్రతినిధి : పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలు పలువురిని అలరించాయి. 25 ఏళ్ల విరామం తరువాత పూర్వ విద్యార్థులు ఒకేచోట కలుసుకొని తమ బాల్యాను భూతులను పంచుకుని, ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా బుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అంతే కాకుండా 2000 సంవత్సరంలో ప్రధానాచార్యులుగా బాధ్యతలు నిర్వహించిన రావుల సుధాకర్ రావు షష్టిపూర్తినీ పురస్కరించుకుని రావుల సుధాకర్ రావు - రమాదేవి దంపతులను పూర్వ విద్యార్థులు గజమాలతో ఘనంగా సత్కరించి, వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ప్రదానాచార్యులు సుధాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులే నా సంపద అని, పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో షష్టిపూర్తి వేడుకలు జరగడం గొప్ప ఆనందాన్ని ఇచ్చిందనీ అన్నారు. 2000 బ్యాచ్ విద్యార్థులు ఎంతో ప్రేమతో, గౌరవంతో నన్ను సన్మానించడం నా జీవితంలో మరిచి పోలేనిదని, చిరస్థాయిగా నిలిచిపోతుందనీ స్పష్టం చేశారు.నా శిష్యులంతా ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజంలో ఆదర్శప్రాయులుగా నిలవాలని అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను చేకూర్చేందుకు, సాంప్రదాయ నృత్య కళ అయిన కూచిపూడి ప్రదర్శన ఏర్పాటు చేసి గురువులను వేదికపైకి ఆహ్వానించడం ప్రత్యేకత సంతరించుకుంది. కూచిపూడి నాట్యగురువు అన్నం కల్పన ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, తన అద్భుతమైన నృత్యంతో హర్షధ్వానాలు అందుకున్నా రు. విద్యార్థులు ఆమెను సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో 1999-2000 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు, అప్పటి గురువులు, ప్రత్యేక అతిథులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శ

## బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి



కల్వకుర్తి ఊర్కొండ వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలం ఇప్పపహాడ్ గ్రామంలో తలసాని బాల్ రెడ్డి స్వర్గస్తులైన విషయము ఇప్ప పహాడ్ బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులు శేఖర్ రెడ్డిని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ వారి సేవలు గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలకు పెద్దదిక్కుల ఉండి అన్ని తనై చూసుకొని గ్రామ అభివృద్ధిలో పాటుపడి గ్రామ ప్రజల మెప్పు పొందిన బాల్ రెడ్డికి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కానుగుల బుచ్చయ్య నారాయణ సుందర్ రెడ్డి మాజీ సర్పంచు దుబ్బ బాలస్వామి కొమ్మ గోని అంజయ్య గౌడ్ దుబ్బ రాములు మాదారం జంగయ్య గౌడ రమేషు మాదారం శ్రీనివాస్ సత్తయ్య కర్ణాకర్ రెడ్డి శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కీ,శే గుండు నర్సమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న-మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్, నానమ్మ, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండు ముత్తయ్య గౌడ్ తల్లి కీ"శే గుండు నర్సమ్మ గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని గుండు నరసమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన. భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి- యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ, సుబ్బూరు బీరు మల్లయ్య, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, మండల మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి లు నీల ఓంప్రకాష్ గౌడ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు కేశపట్నం రమేష్,జడల యాశిల్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శెట్టి శ్రీకాంత్ యాదవ్,కళ్లెం కృష్ణ గౌడ్,జక్కుల చంద్రయ్య యాదవ్,శెట్టి అశోక్ యాదవ్,భరత్ గౌడ్,మాటూరి శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సగరులం చైతన్యవంతులమై రాజకీయంగా ముందడుగు వేద్దాం- అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్




నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : నాగోల్ లోని, మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో "మన ఆలోచన" వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన, సగర (ఉప్పర) కులస్తుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న సగర సంఘం నాయకులు, అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్ మాట్లాడుతూ తెలంగాణలో వెనుకబడిన కులాల్లో రాజకీయంగా అనగదొక్కబడిన జాతులలో మన సగర జాతి ఒకటని అన్నారు, ఇకనైనా సగరులు చైతన్యవంతులమై రాజకీయంగా ముందడుగు వేయాలని తెలిపారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులు గ్రామ గ్రామాన ఎన్నికల బరిలో నిలబడాలని తెలిపారు, మన ఆలోచన సగర సమ్మేళనంలో పాల్గొన్న చిలుక శ్రీకాంత్ సాగర్,సభా అధ్యక్షులు వడ్డేపల్లి దశరథ సాగర్ దొంత ఆనందం ,మర్క సతీష్ సాగర్ అధ్యక్షులు (సగర సంఘం రంగారెడ్డి జిల్లా), ఆలేటి యాదగిరి, (అడ్వాకేట్), బాల్గురి అమరేందర్ సాగర్ అధ్యక్షులు (ఎల్ బి నగర్ సగర సంఘం), నాగరాల నారాయణ సాగర్, విజ్ఞానంద్ సాగర్, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు సాగర్, నంగునూరి సురేష్ సాగర్, సగర (ఉప్పర) కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులు పాల్గొనడం జరిగింది.

# విద్యార్థి భరత్ చంద్ర కుటుంబానికి అండగా ఉంటా



## మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్

సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 9 :( వార్త మిర్రర్) : నారాయణపూర్ మండల కేంద్రంలోని శేరిగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి భరత్ పాఠశాలకు వెళ్లడానికి సైకిల్ , రూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత నిరుపేద కుటుంబం కావడంతో చదువుకోడానికి తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థి భరత్ చంద్ర కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. విద్యార్థి భరత్ చంద్ర కుటుంబ సభ్యులను ఆయన ఆదివారం కలిసి వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. భరత్ చంద్ర స్కూల్ కి వెళ్లడానికి నూతన సైకిల్ అదేవిధంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటి శివరాత్రి కవిత విద్యాసాగర్ మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా విద్యార్థి భరత్ చంద్ర కుటుంబానికి అండగా నిలబడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ గడ్డం మురలీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడ్తాల కిషన్, మాజీ ఉప సర్పంచ్ పాలెం వీరేష్ గౌడ్, మురుదొడ్డి శ్రీనివాస్, సిరిపంగి శంకర్ పాల్గొన్నారు.



## గిరిజనుల ఆరాధ్య దైవం "శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని గిరిజన ముఖ్య నాయకులు చర్చించడం జరిగింది

ఆమనగల్ ప్రతినిధి వార్త మిర్రర్ : గిరిజన సేవాలాల్ సేన సంఘం భవనంలో గిరిజన సేవ లాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్, గిరిజన సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో "శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్య నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ , నేనావత్ బిక్య నాయక్, సభావత్ బిచ్యానాయక్, మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించే సేవాలాల్ 286వ జయంతి వేడుకలను. కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పత్యానాయక్ , హిరాసింగ్, జోహార్ లాల్, శంకర్ నాయక్, బిక్కు నాయక్, శ్రీను, పాండు, హరిలాల్, వినోద్, తులసీరామ్, రాజు, కిషన్, లక్ష్మణ్, తులసి, పాండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్య నమస్కారాల పోటీలలో పలువురి ప్రతిభ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్‌లో స్థానం

మందమర్రి ఫిబ్రవరి 9: వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ సొసైటీ సిద్దిపేట వారి ఆధ్వ ర్యంలో నిర్వహించిన శతస హస్ర సూర్య నమస్కారాల ప్రద ర్శన, రాష్ట్రస్థాయి సూర్య నమస్కారాల పోటీలలో పట్టణానికి చెందిన పలువురు పా ల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ లో స్థానం సంపా దించారు.ఈ పోటీలలో పట్టణానికి చెందిన 25 సంవత్సరాలపై కేటగిరిలో అయి ష్ యోగా ఇన్స్ట్రక్టర్ గోదారి రామ్మోహన్, 333 రౌండ్స్, దుర్గం రజిత 157 రౌండ్స్, 25 సంవత్సరాలలోపు కేటగిరీలో మదర్ థెరిస్సా స్కూల్ విద్యార్థిని గోదారి అద్వైత 110 రౌం డ్స్ సూర్య నమస్కారాలు ప్రదర్శించి వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ లో స్థానం సంపాదించారు.వీరిని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలలో విద్యార్థుల ప్రతిభ




మందమర్రి ఫిబ్రవరి 9 : వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో న్యూ డ్రాగన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్స్ లో పట్టణానికి చెందిన పలువురు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నా రు. ఆదివారం జరిగిన పోటీల్లో పట్టణంలోని బిఎంఆర్ కరాటే అకాడమీ విద్యార్థులు అండర్ 14 కటాస్ విభాగంలో జి సాయిస్ గోల్డ్ మెడల్, ఆర్ కృతిక్ సిల్వర్ మెడల్, అర్కిల్ల వినీత్ సిల్వర్ మెడల్, సాదించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను సినీ యాక్టర్ భానుచందర్, బిఎంఆర్ అకాడమీ మాస్టర్ బండారి సంతోష్, మాస్టర్ కర్ర వెంకటేష్, శశి లు అభినందించారు.



## రాయికల్ మండలంలో బీజేపీ విజయోత్సవ సంబురాలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 9 : డిల్లీ ఎన్నికల్లో భాజపా మెజార్టీ స్థానాలు సాధించడంతో రాయికల్ పట్టణం భూపతిపూర్ గ్రామ అధ్యక్షులు బొడ్డుపెల్లి జగన్ ఆధ్వర్యంలో భాజపా నాయకులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ...అవినీతి ప్రభుత్వానికి డిల్లీ ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. దేశ రాజధాని ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారన్నారు. ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని.. భాజాపాకు ఏ పార్టీ కూడా సాటిరాదని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిట్టెటి రఘునందన్ రెడ్డి, ఏలేటి రమేష్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, పురుషోత్తం, కొమురయ్య, మహేష్, వెంకట్ రెడ్డి, దేవదాసు, శేఖర్, రంజిత్,రాము, సుధాకర్, శేఖర్, మహేష్, నర్సారెడ్డి, గంగారెడ్డి, రమేష్, విజయ్, జలంధర్, తదితరులు పాల్గొన్నారు.



## పేద రజక విద్యార్థులకు అవార్డ్ ఇవ్వనున్నన్నాట్లు ప్రెస్ మీట్లో తెలిపిన డి.శంకర్

హైదరాబాద్, ఫిబ్రవరి 09(వార్త మిర్రర్): హైదరాబాద్, రామంతాపూర్ లో రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవలూటి శంకర్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ప్రభుత్వ హైస్కూల్స్ ఈ విద్యా సంవత్సరం పదవతరగతి చదువుతున్న విద్యార్థులు, మంచి మార్కులు వచ్చిన విద్యార్థులు, పేద రజక విద్యార్థులు, తల్లిదండ్రులు లేని విద్యార్థులు వారి ప్రతిభ ఆధారంగా వారికీ నగదు ప్రోత్సాహకాలు త్వరలో ఇవ్వనున్నట్లు రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ రాష్టాల అధ్యక్షులు దేవలూటి శంకర్ తెలిపారు. ఇప్పటికే 10 మంది పేద విద్యార్థులు వారి చదువుకు సంబంధించినటువంటి జిరాక్స్ ప్రతులను తమకు అందజేయడం జరిగిందని అయన తెలిపారు.త్వరలోనే ఇలాంటి విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి వారందరికీ ప్రతిభా పురస్కారాలు అందజేయడం జరుగుతుందని శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు బస్వరాజ్, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కోడిపుంజుల చంద్రయ్య, ఆరెపాటి కాశయ్య, శివ, ఆరవీటి వెంకటయ్య, కృష్ణమూర్తి, కౌలూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.




## సాగునీటి కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేసిన జేఏసీ నాయకులు

రాజపేట, ఫిబ్రవరి 09(వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో రైతు జేఏసీ తరపున మండలంలోని అన్ని గొలుసుకట్టు చెరువులను నింపాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు వినతిపత్రం అందజేసిన జేఏసీ నాయకుడు.ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఎర్రగోకల జశ్వంత్, సటు తిరుమలేష్, కాకర్ల ఉపేందర్ , బెడిదే వీరేశం, సందెల భాస్కర్ గౌడ్ బొంగోని ఉప్పలయ్య, జన్నా సిద్ధులు, అంకతి వెంకటేష్, రేగు ఎల్లయ్య, అమాలి సంఘం అధ్యక్షుడు రేగు శ్రీశైలం కుమ్మరి లక్ష్మణ్, బండి సిద్ధులు, బుగ్గ నరసింహులు, కర్రె కిష్టయ్య, అమ్మ బాలరాజు, గౌడ బాలరాజు దయ్యాల రవి, గొల్లన రవి, లింగాల సీతయ్య కొమురయ్య, బాలయ్య, నర్సింలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులందరూ పాల్గొన్నారు



## నూతన పట్టు వస్త్రాల అలంకరణల మహోత్సవ కార్యక్రమానికి హాజరైన 1995/96 బ్యాచ్ మిత్రులు

సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 9 :( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలోని జై హిందు ఫంక్షన్ హాల్ లో95-96 బ్యాచ్ బండి సుధాకర్, సునీత కూతుళ్ళ నూతపట్టు వస్త్ర అలంకరణలో విచ్చేసిన, ఉప్పల లింగస్వామి, ఎండి అజార్ , పాక సత్య నారాయణ, ఎండి జహంగీర్ , కుంభం శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, పోలోజు మధు, బాల గోని బాలరాజ్ , చిలువేరు జంగయ్య, సత్తయ్య, బండి యాదయ్య తదితరులు పాల్గొన్నారు



## పంటల సస్యరక్షణపై అవగాహన సదస్సు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 9 : మామిడి,ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేసే రైతులకు పంటల సస్యరక్షణపై సోమవారం రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలోని రైతు వేదిక నందు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జగిత్యాల నియోజకవర్గ ఉద్యానవనశాఖ అధికారిని కె.స్వాతి తెలిపారు. మామిడి, ఆయిల్ ఫామ్ తోటల్లో ప్రస్తుతం చేపట్టే సస్యరక్షణ చర్యలపై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ శిక్షణ కార్యక్రమానికి పొలాస వ్యవసాయ పరిశోధన విశ్వవిద్యాలయం నుండి ఉద్యానవన, కీటక, తెగుళ్ల విభాగం శాస్త్రవేత్తలు పాల్గొంటరాని, అధిక సంఖ్యలో రైతులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# రూ. 20,000 కోట్ల నిధులు వాడుకోండి..




పరిశోధన, అభివృద్ధి(ఆర్అండ్డీ)పై దేశీ కార్పొరేట్లు మరింత దృష్టి సారించాలని ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్ తాజాగా పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేటాయించిన రూ. 20,000 కోట్లు నాణ్యమైన ప్రతిపాదనకు వినియోగించుకోవాలని సూచించారు. ప్రయివేట్ రంగ ఆధారిత ఆర్అండ్డీకి బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం రూ. 20,000 కోట్లు కేటాయించిన విషయాన్ని బడ్జెట్ తదుపరి సీఐఐ సభ్యులతో ఏర్పాటు చేసిన ఇష్టాగోష్టి సందర్భంగా ప్రస్తావించారు. ఏడాది చివరికల్లా మొత్తం నిధులను వినియోగించుకునేలా అత్యుత్తమ ప్రతిపాదనలతో తరలిరావలసిందిగా ఆహ్వానించారు. పర్యావరణహిత ఇంధనాలవైపు ప్రయాణంలో ప్రయివేట్ రంగం చేయూత నివ్వాలని కోరారు. ఇదేవిధంగా అణు విద్యుత్ విషయంలో ప్రభుత్వం పరిశ్రమతో కలసి పనిచేయనున్నట్లు తెలియజేశారు. 2025-26 బడ్జెట్ను ప్రకటిస్తూ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రైవేట్ రంగ ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఒక కార్పస్గా సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖకు రూ.20,000 కోట్లు కేటాయించారు. గత జూలై బడ్జెట్లోనూ ఆమె రూ. లక్ష కోట్ల పరిశోధనాభివృద్ధి నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.



# స్కోడా ఈవీ వస్తోంది.. అదిరిపోయే రేంజ్!

వాహన తయారీ సంస్థ స్కోడా ఇండియా నుంచి తొలి ఎలక్ట్రిక్ ఎస్యూవీ ఈ ఏడాదే వస్తోంది. సెప్టెంబర్ కల్లా భారతీయ రోడ్లపై స్కోడా ఎన్యాక్ పరుగు తీయనుంది. తొలుత పూర్తిగా తయారైన కారును భారత్కు దిగుమతి చేస్తారు. 63, 82 కిలోవాట్ అవర్ బ్యాటరీ ప్యాక్స్తో రూపుదిద్దుకుంది.

**పర్ఫార్మెన్స్, రేంజ్**

ఎన్యాక్ అధునాతన ఎలక్ట్రిక్ మోటార్లతో థ్రిల్లింగ్ పర్ఫార్మెన్స్ ఇస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాలు తక్షణ టార్క్ను అందిస్తాయి. ఎన్యాక్ ఆకట్టుకునే రేంజ్ కలిగి ఉంది. ఒకసారి చార్జింగ్తో బ్యాటరీని బట్టి 439-597 కిలోమీటర్లు ప్రయాణిస్తుందని కంపెనీ తెలిపింది. టాప్ స్పీడ్ గంటకు 180 కిలోమీటర్లు. గంటకు 100 కి.మీ. వేగాన్ని 6.7 సెకన్లలో అందుకుంటుంది. 30 ని. చార్జింగ్ 10 నుంచి 80 శాతానికి చేరుతుంది.

**డిజైన్, స్టైల్**

ఎన్యాక్ దృఢమైన లైన్లు, ఉల్లాసమైన ఆకారాలను కలిగి ఉంటుంది. సిగ్నేచర్ స్కోడా గ్రిల్, ఎలక్ట్రిక్ ఓరియెంటెడ్ రీమేక్ అయినప్పటికీ, ఇప్పటికీ దాని ఐకానిక్ ఫీచర్ను కలిగి ఉంది. సొగసైన ఎల్ఈడీ హెడ్లైట్లు, వంపులు ఆధునిక లుక్ అందిస్తాయి.



## మహితపూర్ లో బీజేపీ విజయోత్సవ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 9 : భారతదేశ రాజధాని ఢిల్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ మైతాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన కూడలి గుండం వద్ద స్వీట్లను పంచి వేడుకలు నిర్వహించారు. అనంతరం బాణాసంచా పేల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు తొగిటి లక్ష్మీనారాయణ, బూత్ అధ్యక్షులు ఎనగందుల రాకేష్, బీజేవైఎం గ్రామ అధ్యక్షులు హరీష్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు శివనీతి కిష్టయ్య, కోల్ల కృష్ణారెడ్డి, పాలడుగు రామన్న, పాలడుగు సంజీవరెడ్డి, సద్ది మైపాల్ రెడ్డి, శివనీతి అమరేందర్, తోగిటి నవీన్, భేటీ సత్యం, రమేష్, నరహరి, పంచితి మహేష్, పాలడుగు ప్రసాద్, గ్రామ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## సగరుల రాజకీయ చైతన్యం కోసం సగర శంఖారావం సభను విజయవంతం చేద్దాం!

### చైతన్యవంతులమై రాజకీయంగా ముందడుగు వేద్దాం.!

### తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ : తెలంగాణలో వెనుకబడిన కులాల్లో రాజకీయంగా అనగదొక్కబడిన జాతులలో మన సగర జాతి ఒకటే అని దశాబ్దాలుగా పడుతున్న మన జాతి ఇకనైనా మేల్కోవాలన్నారు, తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర సగరులు చైతన్యవంతులమై రాజకీయంగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో సగరులు పోటీ చేసి సగరుల సత్తా చాటుదాం అన్నారు. సగరుల రాజకీయ చైతన్యం కోసం నాగర్ కర్నూల్ జిల్లాలో సగర శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



# దిరియాపై దేశీ దిగ్గజాల కన్ను

## సౌదీ అరేబియా గిగా ప్రాజెక్ట్

## 63 బిలియన్ డాలర్ల పెట్టుబడులు

## టాటా, ఒబెరాయ్ గ్రూప్ ఆసక్తి



న్యూఢిల్లీ/దావోస్: సౌదీ అరేబియాలో దిరియా పేరుతో తలపెట్టిన అతిభారీ(గిగా) టూరిజం ప్రాజెక్టుపై దేశీ కార్పొరేట్ దిగ్గజ గ్రూప్లు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. 63 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రూపొందనున్న ఈ ప్రాజెక్టులో దేశీ దిగ్గజాలు టాటా గ్రూప్, ఒబెరాయ్ గ్రూప్ తదితరాలు ఇన్వెస్ట్ చేయనున్నట్లు దిరియా సీఈవో జెర్రీ ఇన్జెరిల్లో పేర్కొన్నారు. సిటీ ఆఫ్ ఎర్త్గా పేర్కొంటున్న ఈ ప్రాజెక్టును సౌదీ అరేబియా రాజధాని రియాద్ చివర్లో నెలకొల్పుతున్నారు. లక్ష మంది ప్రజలకు గృహాలు, మరో లక్ష మందికి కార్యాలయ ప్రాంతాలతో ప్రాజెక్టు రూపొందనుంది. ఈ కొత్త నగరం 40 విలాసవంత హొటళ్లు, 1,000కుపైగా షాపులు, 150 రెస్టారెంట్లు, 20,000 సీట్ల సామర్థ్యంగల మల్టీపర్పస్ ఈవెంట్లకు వీలయ్యే ఒపేరా హౌస్సహా గోల్ఫ్ కోర్స్, కేఫ్లు, యూనివర్శిటీలు, కల్చరల్ అసెట్స్, మ్యూజియంలు తదితరాలతో ఏర్పాటుకానుంది.

# తగ్గిన బంగారం అక్రమ రవాణా




న్యూఢిల్లీ: బంగారం అక్రమ రవాణాకు దిగుమతి సుంకం తగ్గింపు కొంత చెక్ పెట్టింది. గతేడాది జూలైలో బంగారంపై దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 6 శాతానికి కేంద్రం తగ్గించడం గమనార్హం. అనంతరం అక్రమ రవాణా (స్మగ్లింగ్/దొంగ రవాణా) గణనీయంగా తగ్గినట్టు పరోక్ష పన్నుల కేంద్ర మండలి (సీబీఐసీ) చైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్ మధ్య దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాల్లో 847 కిలోల బంగారాన్ని (రూ.544 కోట్లు) డీఆర్ఐ అధికారులు జప్తు చేసినట్టు ప్రభుత్వ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతర్జాతీయ ప్రయాణికులు, సరిహద్దులు, దేశంలోకి వచ్చే కార్గోల వద్ద అధికారుల నిఘా పెరిగినట్టు సంజయ్ కుమార్ చెప్పారు. కస్టమ్స్ డ్యూటీ ఎగ్గొట్టేందుకు సరిహద్దుల ద్వారా వస్తు అక్రమ రవాణా జరుగుతుండడం తెలిసిందే. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో డీఆర్ఐ అధికారులు ఈశాన్య సరిహద్దుల వద్ద 1,319 కిలోల బంగారం అక్రమ రవాణాన్ని అడ్డుకుని, ఆ మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వద్ద ఎక్కువ మొత్తం పట్టుబడింది. కస్టమ్స్ విభాగం సహా సీబీఐసీ కలసి గత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద జప్తు చేసిన బంగారం 4,870 కిలోలుగా ఉంది. దిగుమతి సుంకం తగ్గింపుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ బంగారం ఆభరణ వర్తకుల (జ్యుయలర్లు) ఆదాయం 22%-%25 శాతం పెరుగుతుందని క్రిసిల్ రేటింగ్స్ అంచనా వేయడం గమనార్హం.

## కొండమడుగు

## గ్రామ దేవతల చైర్మన్ గా గాండ్ల బాలరాజు

## వేణుగోపాలస్వామి దేవస్థానం డైరెక్టర్గా గాండ్ల నాగేష్



బీబీనగర్, ఫిబ్రవరి 09(వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల మహాదేవపురం గ్రామం నందు శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానము నందు యాదాద్రి భువనగిరి జిల్లా రజక రిజర్వేషన్ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాండ్ల బాలరాజు కొండమడుగు గ్రామ దేవతల చైర్మన్ గా ఎన్నుకున్నారు.
అదేవిధంగా మహా దేవపు రంలోని వేణుగోపాలస్వామి దేవస్థానం డైరెక్టర్ గా గాండ్ల నాగేష్ ని నియమించిన సంద ర్భంగా వారి ఇరువురికి సన్మాన కార్యక్రమం సోమవారం ఉదయం 10 గంటలకు మహా దేవపురం వేణుగోపాల స్వామి దేవస్థానం నందు వారి ఇరువురికి సన్మాన కార్య క్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా మన రజక కుటు ంబ స భ్యులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నా.. యా దాద్రి భువనగిరి జిల్లా రజక రిజర్వేషన్ సమితి కమిటీ అధ్యక్షుడు జూపల్లి నాగేష్ రజక